క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల 33 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా జూపల్లి, తాండ్ర, కొండారెడ్డి పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జానకిరాం నాయక్ గురువారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

బిజినేపల్లి: మండలంలోని బోయాపూర్‌లో 7న నిర్వహించే వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘం మండల నాయకుడు అంతటి రాజేందర్‌గౌడు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 11 గంటలకు విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల నాయకులు దాసర్ల వెంకటస్వామి, సత్యశీలాసాగర్, వంగ రామన్‌గౌడు, అబ్బు కర్ణాకర్, యాదగిరి, శివ, ఈర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు

చారకొండ: తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ అన్నారు. మండలంలోని సిర్సనగండ్ల క్లస్టర్ పరిధిలోని అగ్రహారం తండాలో గురువారం పత్తి, వరి పంటలను పరిశీలించారు. పత్తి పంటలో ఎర్రనల్లి, పేను అధికంగా ఉన్న ట్లు గుర్తించారు. దీని నివారణకు కావాల్సిన మందులను వాడే పద్ధతిని వివరించారు. ని ర్లక్ష్యం వహిస్తే పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు.పంటల సంరక్షణలో వ్యసాయ అధికారుల సలహాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు చేయూత



కల్వకుర్తిరూరల్: మండలంలోని లింగసానిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్ చేయూతనిచ్చారు. పాఠశాలలో చదువుకుంటున్న 93 మంది విద్యార్థులకు రూ.30 వేల ఖర్చుతో బూట్లు, సాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నెహ్రూ ప్రసాద్, వెంకటేశ్వర్లు, నైముద్దీన్, అంజలి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

❐ తాండ్ర గ్రామానికి చెందిన కటికే శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామానికి చెందిన శివస్వాములు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.20 వేలు, 50 కేజీల బియ్యం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో సత్యసాయి పల్లకీ సేవ



వెల్దండ: మండల కేంద్రంలోని రంగనాయక దేవాలయంలో గురువారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా గ్రామోత్సవం, పల్లకీ సేవ నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. చిన్నారులకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. సత్యసాయి చిత్రపటాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు ర్యాలీగా వెళ్లారు. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, మట్ట వెంకటయ్యగౌడు, జిల్లా అధ్యక్షుడు గుబ్బ శంకరయ్య, ఆధ్యాత్మిక సమన్వయకర్త రవీంద్రాచారి, కన్వీనర్ గుబ్బ వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



జిల్లా కేంద్రంలోని రాంనగర్‌కాలనీలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..



కల్వకుర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెళ్లిరావయ్యా.. విఘ్నేశ్వరా



కల్వకుర్తిలో గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య గురువారం గంగమ్మ ఒడికి చేరాడు. అదేవిధంగా కల్వకుర్తి, తిమ్మాజిపేట, లింగాల, మన్ననూరులో వినాయక నిమజ్జనం వైభ వంగా నిర్వహించారు. శోభాయాత్ర కనుల పండువగా కొనసాగింది. డీజేమోతలు మధ్య చిన్నారులు, యువత నృత్యాలతో హోరెత్తించారు. మహిళలు కోలాటాలు, బతుకమ్మ ఆడారు. పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం నాగనూలు చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు మండపాల వద్ద గణనాథులకు లడ్డు వేలం నిర్వహించారు. శోభాయాత్రను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. కల్వకుర్తిలో రూ.3.99 లక్షలకు లడ్డును రమాకాంత్‌రెడ్డి దక్కించుకున్నాడు.



కల్వకుర్తిలో రూ. 3.99 లక్షలకు లడ్డును కైవసం చేస్తున్న రమాకాంత్‌రెడ్డి



లింగాలలో..

గణనాథుడికి ప్రత్యేక పూజలు



కల్వకుర్తిలో పూజలు చేస్తున్న ముస్లింలు

తెలకపల్లి, దోమలపెంట, వెల్దండలో గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెలకపల్లి మండలంలోని రాకొండలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో చిన్నారులు భరత నాట్యాన్ని, దోమలపెంటలో భరద్వాజ్ బృందం ప్రదర్శించిన కాంతార నాట్యం ఆకట్టుకుంది. కల్వకుర్తిరూరల్ మండలంలోని తోటపల్లిలో విఘ్నేశ్వరుడికి ముస్లింలు పూజలు చేశారు. వెల్దండ మండలం బైరాపూర్‌లో ఓంకార ఆకారంలో దీపాలను వెలిగించారు.



వెల్దండ మండలం బైరాపూర్‌లో దీపాలను వెలిగిస్తున్న మహిళలు



ఈగలపెంటలో..



జిల్లా కేంద్రంలో గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న వివేకానంద యూత్ సభ్యులు

ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



పెద్దకొత్తపల్లి మండలం తిర్మలాపూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా గురువారం పలు పాఠశాలలు, కళాశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. వక్తలు ఆయన సేవలను కొనియాడారు.

❐ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల దినోత్సవంలో ప్రిన్సిపాల్ గీతాంజలి మాట్లాడారు. గురువులను గౌవవించాల్సిన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

❐ కొల్లాపూర్ పట్టణంలోని ఆర్‌ఐడీ పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులను ఆర్‌ఐడీ అల్యూమ్నీ సంస్థ సభ్యులు సత్కరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రధాన కార్యదర్శి మధన్‌మోహన్‌రావు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఎంఈఓ ఇమ్మానుయేల్, కొండారెడ్డి, నిరంజన్, నాగేశ్వర్, వెంకటకృష్ణ, కుసుమలత, పవిత్ర, నాగయ్య, మమత, జబీర్‌హుస్సేన్ తదితరులు ఉన్నారు.

❐ పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్మలాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. గురువులను విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం రాజయ్య, మాజీ సర్పంచ్ సత్యం, మాజీ ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ సునీత, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

❐ మన్ననూర్‌లోని మార్గదర్శి పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు కృష్ణయ్య, సునంద, గ్రామస్తులు సంబు శోభ వెంకటరమణ, పద్మజా సత్యనారాయణ, రమేష్, షఫీల్, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

❐ కోడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎండీ రఫీ, నాగరాజు, రాజీవ్, మాయ, కరుణాకర్, శిరీష, జ్యోతి, స్వప్న, రాహీమ్, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గీతాంజలి



కోడేరు ప్రాథమిక పాఠశాలలో ..

10న మెగా హెల్త్ క్యాంపు

కందనూలు: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) ఆధ్వర్యంలో 10న జర్నలిస్టుల కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తునట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.విజయ్ కుమార్, సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యశోద ఆస్పత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు, గుండె పరీక్షలు, ఈసీజీ, టూడీఈకో, ఎముకల్లోని కాల్షియం(బీఎండీ) తదితర పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల శ్యామ్, వెంకటస్వామి, సందు యాదగిరి, బొడ్డుపల్లి మల్లేష్ ఉన్నారు.

ఉపాధ్యాయుడి ప్రతిభ

పెద్దకొత్తపల్లి: హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో ఈ నెల 2, 3వ తేదీల్లో నిర్వహించిన హిందీ సాహిత్యంపై నిర్వహించిన అంతర్జాతీయ సమ్మేళనంలో వెన్నచర్ల ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు షాకీర్ పాషా పాల్గొని ప్రతిభ చాటాడు. సమ్మేళనంలో జపాన్, చైనా, అమెరికా, కెనడా, ఢిల్లీ విశ్వవిద్యాలయాల నుంచి దేశీయ, అంతర్జాతీయ సాహిత్య మేధావులు హాజరయ్యారు. ఐఎఫ్‌ఎల్‌యూ హిందీ విభాగం ప్రొఫెసర్ పఠాన్ రహీంఖాన్ చేతుల మీదుగా షాకీర్ పాషా మెమెంటో, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రొఫెసర్లు మేరాజ్‌అహ్మద్, వివేక్ త్రిపాఠిమణి, కృష్ణచంద్రమిశ్రాలు, పాఠశాల హెచ్‌ఎం శ్రీరామ్, ఉపాధ్యాయ బృందం ఆయనను అభినందించారు.



కొనసాగుతున్న పంటల నమోదు

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏఓ సందీప్‌కుమార్‌రెడ్డి, ఆయా క్లస్టర్ల ఏఈఓ ఆధ్వర్యంలో పంటల నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గురువారం మండలంలోని ఐతోల్, సిర్సవాడ, యాదిరెడ్డి, ఇంద్రకల్, గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటల పరిశీలించి పంటల వివరాలు నమోదు చేసుకున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జలుబు, దగ్గు, జ్వరం, అలర్జీ పరీక్ష చేసి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి స్వప్న, డాక్టర్ ఇస్మా యిల్, అధ్యాపకులు, విద్యార్థులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కోడేరు: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో డాక్టర్ అనిల్‌కుమార్ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవిరాణి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ వార్షికోత్సవం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో 69వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డెవలప్‌మెంట్ ఆఫీసర్ కృష్ణకిషోర్‌ను ఏజెంట్లు సన్మానించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, రాజబాబు, అశోక్‌కుమార్, తిమ్మయ్య, కుమారస్వామి, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బల్మూర్: మండంలోని గట్టుతుమ్మెన్ స్టేజీ వద్ద గురువారం కారు అదుపుతప్పి ఇద్దరికి గాయాలైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేటకు చెందిన కౌన్సిలర్ గౌరీశంకర్‌తో పాటు అతని మిత్రులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో అధికారులతో కలిసి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో గట్టుతుమ్మెన్ గ్రామ స్టేజీ వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయ చెట్టును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో కౌన్సిలర్ గౌరీశంకర్, అకుల వెంకటేష్, రఘురాంలను గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

కొల్లాపూర్: సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సింగిల్‌విండో కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యారని విమర్శించారు. రైతులు ఇబ్బందులు కన్పిచడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి బాలపీరు, నాయకులు వెంకటస్వామి, మల్లయ్య, రాముడు, ఎల్లయ్య, రాజు ఉన్నారు.

గెలుపోటములు సహజం

నాగర్‌కర్నూల్ రూరల్: ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని బీఆర్‌ఎస్ మాజీ జెడ్పీటీసీ చిక్కొండ్ర శ్రీశైలం, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యేపై వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణారావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు పాండు, వెంకటయ్య, మాధవరెడ్డి, కేశవులు గౌడ్, పాల్గొన్నారు.

యువకుడిపై దాడి: తీవ్రగాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: యువకుడిపై దాడికి పా ల్పడటంతో తీవ్రగాయాలైన ఘటన జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. బాధితు డు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలో ని ఆర్టీసీ బస్టాండ్‌లోని ఓ పూలదుకాణంలో ప నిచేస్తున్న అబ్బాస్‌ను జిల్లా కేంద్రానికి చెందిన నలుగురు యువకులు అకారణంగా కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. యువకుడిని తీవ్రంగా గాయపర్చిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎస్ఐ గోవర్ధన్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తిచేయించాలి

లింగాల: మండలంలోని ఆయా గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలని డిప్యూటీ సీఈఓ గోపాల్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులలో అవగాహన కల్పించాలని సూచించారు. దశల వారిగా ఇచ్చే బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలన్నారు. అంతకు ముందు కార్యాలయానికి సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఆయా పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

తిమ్మాజిపేట: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ లక్ష్మీదేవి హెచ్చారించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయాశాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ఎన్నికల నిర్వాహణ, ఎంపీటీసీ పోలింగ్ మ్యాప్ గురించి చర్చించారు. సమావేశంలో ఎంపీఓ రాములు, ఏపీఓ సత్యనారాయణ, ఈసీ తయ్యబ్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ గోపాల్‌నాయక్

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత

తెలకపల్లి: ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత ఏర్పడిందని ఆర్ఎస్ నాయకుడు గ్రంథాలయ మాజీ చైర్మన్ హన్మంతరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి సింగిల్ విండో కార్యాలయం చుట్టు తిరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి యూరియా కోసం ధర్నా చేస్తే కాంగ్రెస్ నాయకులు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వామన్‌గౌడ్, రాములు, సత్యనారాయణ, బంగారయ్య, లక్ష్మారెడ్డి, కృష్ణయ్య, పర్వతాలు, విష్ణు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

బిజినేపల్లి: సకాలంలో యూరియా పంపిణీ చేయకపోవడంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ధర్నా చేస్తే ఆయనపై కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో రైతులకు సకాలంలో యూరియా అందించిన ఘటన బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులకు చేతనైన సకాలంలో యూరియా పంపిణీ చేసే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పుల్లెందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బాలస్వామి, జగదీశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, శేఖర్‌రావు, లక్ష్మయ్య, మహేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

విద్యార్థులకు పారితోషికం

తిమ్మాజిపేట: మండలంలోని గొరిట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శ్రీధర్‌రెడ్డి, శ్రీయ, నాగార్జున, సంధ్యలకు గురువారం పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి జుట్టు ఉత్తరయ్య, ఉపాధ్యక్షుడు జన్ను వెంకటస్వామిలు పారితోషికం అందజేశారు. అనంతరం గురుపూజోత్సవం నిర్వహించి ఉపాధ్యాయులను సత్కరించారు. హెచ్‌ఎం రాజశేఖర్‌రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, శేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు, బైక్ ఢీ: వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్దకొత్తపల్లి: లింగాల నుంచి కొల్లాపూర్ వస్తున్న ఆర్టీసీ బస్సు గురువారం చంద్రబండతండా వద్ద బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శంకర్(35)కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సీటి న్యూరో ఆస్పత్రికి తరలించారు.

పద్మాలయకు ‘కీర్తి’ పురస్కారం

తాడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న పద్మాలయ ఆచార్యకు అరుదైన గౌరవం దక్కింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ సితారత్నం డాక్టర్ మిక్కిలినేని కీర్తి పురస్కారానికి 2023 సంవత్సరానికి గాను ఆమె ఎంపికైంది. గురువారం హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయ కళామందిరంలో నిర్వహించిన ప్రధానోత్సవంలో ఆమె పురస్కారాన్ని అందుకున్నారు.



నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు



బోర్డుకే పరిమితమైన ఎంగంపల్లి క్రీడామైదానం

- కనీస వసతులు కరువు
- ఆసక్తి చూపని క్రీడాకారులు

తాడూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రొత్సహించేందుకు గత ప్రభుత్వం 2022 జనవరిలో క్రీడా మైదానాలకు శ్రీకారం చుట్టింది. పల్లెలు, పట్టణాల్లో క్రీడా మైదానాల ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని చోట్ల అనువైన స్థలాలను గుర్తించి క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసింది. మరికొన్ని చోట్ల గ్రామానికి దూరంగా ఉన్న స్థలాలను గుర్తించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. రూ.2 నుంచి 5 లక్షల వరకు నిధులు వెచ్చించారు. పాలకులు హడావుడిగా ప్రారంభించారు కాని నిర్వహణ మాత్రం గాలికివదిలేశారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వహించడంతో క్రీడాప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. ఆరోగ్యం కోసం ఉదయం, సాయంత్ర వేళలో నడిచేందుకు కూడా వీలులేకుండా ఉన్నాయి. ప్రాంగణం ఎగుడుదిగుడు ఉండటంతో మోకాళ్ల నొప్పుల ఉన్నవారు మైదానాలకు వెళ్లేందుకు కూడా వెనకడుగు వేస్తున్నారు.

బోర్డులకే పరిమితం

మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. స్థలాల కొరత కారణంగా నాగదేవపల్లి, పర్వతాయిపల్లి, గ్రామాలను మినహాయించి మిగతా గ్రామ పంచాయతీలలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశారు. పొల్మూర్, అంతారం గ్రామాల్లో పాఠశాల ఆవరణంలోనే బోర్డులను ఏర్పాటు చేశారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. పలు మైదానాల్లో కంపచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. తూతూమంత్రంగా బోర్డులు ఏర్పాటు చేసి ప్రహారీ లేకపోవడం ఆయా గ్రామాల్లో క్రీడా మైదానాలు ఆక్రమణకు గురవుతున్నాయి.

కనీస వసతులు కల్పించాలి



గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి. పిచ్చిగడ్డి తొలగించి మైదానాలను చదును చేయాలి. ఆడేందుకు వీలులేకుండా ఉన్నాయి. క్రీడా కిట్లను అందుబాటులో ఉంచాలి. అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

– కురుమూర్తి, క్రీడాకారుడు, యాదిరెడ్డిపెల్లి

అందుబాటులోకి తీసుకొస్తాం



పల్లెల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకొస్తాం. క్రీడా కిట్లపై విచారణ చేపడుతాం. త్వరలో ఆయా గ్రామాలలోని పంచాయతీలలో భద్రపరుస్తాం. క్రీడాకారులు మైదానాలకు వచ్చేందుకు అన్ని వసతులు కల్పిస్తాం. పిచ్చి మొక్కలను, కంపచెట్లను తొలగిస్తాం.

– అంజనేయులు, ఎంపీడీఓ, తాడూరు

రూ.3 కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యం



తిమ్మాజిపేట: సహాయక మహిళా సంఘాల సభ్యులకు రూ.3 కోట్ల రుణాలు ఇవ్వాడల లక్ష్యంగా ము ందుకెళ్తునట్లు ఏపీఎం నిరంజన్ అన్నారు. మండలంలోని ఆవంచలో గురువారం గ్రామ సంఘాల స ర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాం కు పరిధిలో 61 మహిళా గ్రూపులకు రుణాలు అందిస్తామన్నారు. ఇప్పటికే ఎనిమిది సహాయక సంఘాలకు రూ.98 లక్షలు రుణాలిచ్చామని వివరించారు. బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు, అశోక్, హరీష్, మౌ నిక, లలిత, పద్మ, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.